www.cbseboardonline.com

**Series JBB**

**SET-4**

**Code No. 57**

Roll No. | | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

| | సూచనా | | NOTE |
|---|---|---|---|
| (I) | ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి. | (I) | Please check that this question paper contains **11** printed pages. |
| (II) | విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి. | (II) | Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate. |
| (III) | **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి. | (III) | Please check that this question paper contains **17** questions. |
| (IV) | సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుససంఖ్యను రాయండి. | (IV) | Please write down the Serial Number of the question in the answer-book before attempting it. |
| (V) | ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు. | (V) | 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period. |

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

*సమయం : 3 గంటలు* — *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* — *Maximum Marks : 80*

*This Question Paper is divided into **four** sections :*

Section A : Reading Comprehension *10 marks*

Section B : Writing *14 marks*

Section C : Grammar *24 marks*

Section D : Literature *32 marks*

## విభాగం - ఎ *(10 Marks)*

**1.** ఈ కింది గద్యాంశాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎన్నుకొని రాయండి : *5×2=10*

ప్రపంచ మంతట భారత దేశం కీర్తి ప్రతిష్ఠలు వ్యాపింపజేసిన యుగపురుషుడు 'స్వామి వివేకానంద'. ఆయన సందేశాలతో ప్రేరితులైన ఎందరో మహనీయులు దేశ సేవకు అంకితమైనారు. ఆకోవలోనే దేశ భద్రతను గుర్తెరిగిన గాంధీజీ పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతలను మూలకాలుగా తీసుకొని, హరిజన వాడలను శుభ్రపరచి, నాటి సమాజాన్ని చైతన్య పరిచాడు. ఆ స్ఫూర్తితో నేడు దేశ వ్యాప్తంగా "స్వచ్ఛ భారత్" పేరుతో భారత ప్రభుత్వం ఒక అద్భుతమైన కార్యక్రమం చేపట్టింది.

ప్రజలు బాధ్యతా రాహిత్యంవల్ల దేశ వ్యాప్తంగా పేరుకు పోతున్న అపరిశుభ్రతకాలుష్యం, వెంటనే తొలగించి "ఆరోగ్య భారతం", "ఆదర్శ భారతం", దర్శించాలని సంకల్పించింది. ఇది ఒక మహోద్యమంగా నిరంతరం ముందుకు కొనసాగవలసిన అవసరం ఎంతో ఉన్నది. "స్వచ్ఛ భారత్" సాధనకై ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాపారస్థులు, ఒక రేమిటి భారత ప్రజలంతా భాగ స్వాములై ముందుకునడవాలి. గ్రామీణులు, నగరవాసులు, అందరూ తమ తమ పరిసరాలలో పోగుపడ్డ చెత్తా చెదారాన్ని, ప్లాష్టిక్ కవర్లను ఎప్పటికప్పుడు తొలగించు కుంటూ, మురికినీటి నిల్వలులేకుండా జాగ్రత్త పడుతూ పరిశుభ్రతను కాపాడుకోవాలి. రానున్నరోజుల్లో ప్రభుత్వం చేపట్టిన ఈ "స్వచ్ఛ భారత్" సాకారం అయ్యే దిశగా ప్రజలందరూ కృషి చేస్తారని ఆశిద్దాం.

**ప్రశ్నలు :**

(i) దేశంలో అపరిశుభ్రత ఎందుకు పేరుకు పోయింది ?

(అ) ప్రజల అధిక బాధ్యతలవల్ల

(ఆ) ప్రజల బాధ్యతా రాహిత్యంవల్ల

(ఇ) ప్రజల అధిక కోరికలు, ఆశలవల్ల

(ఈ) ప్రజల అధిక చదువులవల్ల

(ii) రానున్న రోజుల్లో భారత దేశం ఎలా ఉండాలని ప్రజలందరు కృషిచేస్తారని ఆశిద్దాం ?

(అ) స్వచ్ఛ భారత్ సాకారం అయ్యేదిశగా

(ఆ) అపరిశుభ్రత సాకారం అయ్యేదిశగా

(ఇ) స్వాతంత్ర్యం సాకారం అయ్యేదిశగా

(ఈ) అహింసా మార్గం సాకారం అయ్యేదిశగా

(iii) ప్రజలందరు తమ పరిసరాలలో పోగైన ఎటువంటి వాటిని తొలగించి పరిశుభ్రతను కాపాడు కోవాలి ?

(అ) పోగుపడ్డ చెత్తా చెదారం

(ఆ) ముళ్లకంపలు, తుప్పలు, పొదలు

(ఇ) మురికి నీటినిల్వలు, ప్లాష్టిక్ కవర్లూ

(ఈ) ఈపైనచెప్పిన మొత్తం

(iv) స్వచ్ఛ భారత్ సాధనలో ఎవరెవరు భాగస్వాములు కావాలి ?

(అ) ఉద్యోగులు, ప్రభుత్వం

(ఆ) విద్యావంతులు, విద్యార్థులు

(ఇ) వ్యాపారులు, దేశభక్తులు

(ఈ) ప్రజలందరూ

(v) భారత దేశ కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచమంతటా వ్యాపింపచేసిన యుగ పురుషుడు ఎవరు ?

(అ) గాంధీజీ

(ఆ) సర్దార్ పటేల్

(ఇ) స్వామీ వివేకానంద

(ఈ) ఎవరూ కాదు

## విభాగం – బి (14 Marks)

**2.** నీపేరు 'మాధవి' నిజామాబాద్ జిల్లా, భీమ్ గల్లు (వేముగల్లు) నివాసివి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "పచ్చదనం–పరిరక్షణ" లోభాగంగా మీగ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించ వలసిందిగాకోరుతూ, మీజిల్లా కలెక్టరు గారికి, ఒక లేఖ వ్రాయండి. *1×6=6*

**3.** నీపేరు హరికృష్ణ నీకు రాష్ట్రస్థాయి "క్రికెట్ జట్టుకు" కెప్టెన్‌గా అవకాశం వచ్చింది. నీ సారథ్యంలో మీ క్రికెట్ జట్టు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి పొంది, మొదటి స్థానంలో నిలిచింది. ఆరోజు నీకు కలిగిన ఆనందాన్ని మనోభావాలను దినచర్య (డైరీ) రూపంలో రాయండి. *1×4=4*

**4.** నీపేరు పవన్ కుమార్ నీవు వరంగల్లు పట్టణంలోని ప్రభుత్వపాఠశాలలో పదవ తరగతి చదువు తున్నావు. నవంబరు, 14 గురువారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా, మీ పాఠశాల విద్యార్థులందరూ కలసి, అనాథలు, పేదలకోసం దుస్తులు, దుప్పట్లు, పండ్లువగైరా విరాళాలు సేకరించి, మీ ఉపాధ్యాయులు, తల్లి దండ్రుల సహాయంతో అందించారు. ఈ క్రింది ఆధారాలను ఉపయోగించుకుని "నమస్తే తెలంగాణ" దినపత్రికకు వార్తా నివేదికను తయారు చేయండి.

ఆధారాలు :

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతీ – చిరిగినవస్త్రాలతో రోడ్లప్రక్కన బిచ్చగాళ్లు – చలికి వణకుతూన్న వృద్ధులు – అనాథలు – ఆకలితో అలమటిస్తూ దీనంగా చూస్తున్న స్త్రీలు–పిల్లలు–దుస్తులు, దుప్పట్లు, పండ్లు, స్వీట్స్ – విరాళాల సేకరణ – ఉపాధ్యాయులు, తల్లి దండ్రుల సహకారం – వ్యాపార స్థులు మొదలగు పౌరుల సహాయం, నగరవాసుల అభినందనలు. *1×4=4*

## విభాగం – సి *(24 Marks)*

**5.** ఈ కింది పద్యపాదానికి గణవిభజనచేసి దిగువున ఇవ్వబడిన ప్రశ్నలకు క్రింద గల జవాబులలో సరైన దానిని ఎన్నుకుని రాయండి : *3×1=3*

"గురువొక దేవతా తరువు కోర్కెల దీర్చును శిష్యకోటికిన్."

(i) పై పద్యపాదంలో గల గణములు ఏవి ?

(అ) భ, ర, న, భ, భ, ర, వ

(ఆ) న, జ, భ, జ, జ, జ, ర

(ఇ) మ, స, జ, స, త, త, గ

(ఈ) న, భ, ర, న, మ, య, వ

(ii) పై పద్యపాదములో యతి ఎన్నో అక్షరం ?

(అ) 13వ అక్షరం

(ఆ) 10వ అక్షరం

(ఇ) 14వ అక్షరం

(ఈ) 11వ అక్షరం

(iii) పై పద్యపాదం యే వృత్త పద్యానికి చెందినది ?

(అ) చంపకమాల

(ఆ) ఉత్పలమాల

(ఇ) శార్దూలము

(ఈ) మత్తేభము

**6.** ఈ క్రింది ప్రశ్నలకు ఆడిగిన విధంగా జవాబులు ఇవ్వండి : *3×1=3*

(i) "గొప్ప వారితో కలిసి ఉండడంవల్ల అల్పులకు కూడా గౌరవం లభిస్తుంది. పూలతో పాటు కూడిన దారం కూడా తలపై చేరుతుందికదా !"

ఈ వాక్యములో గల అలంకారము ఏది ?

(అ) ఉపమాలంకారం

(ఆ) అతిశయోక్తి అలంకారం

(ఇ) అర్థాంతర న్యాసాలంకారం

(ఈ) క్రమాలంకారం

www.cbseboardonline.com

(ii) ఉపమాలంకార లక్షణము ఏమిటి ?

(అ) ఉపమాన, ఉపమేయములను విరోధముజేసి చెప్పట

(ఆ) ఉపమేయమును ఉపమానముగా ఊహించుట

(ఇ) ఉపమాన ధర్మమును ఉపమేయము నందు ఆరోపించుట

(ఈ) ఉపమాన ఉపమేయములకు చక్కనిపోలిక చెప్పట

(iii) అతిశయోక్తి అలంకారమునకు ఉదాహరణ ఏది :

(అ) వృక్షములు దేవతలవలె జీవుల నాదరించును

(ఆ) హిమాలయశిఖరాలు చుక్కలను తాకు చున్నవి

(ఇ) మహాత్ములు ఎంతటిదానినైనా సాధించ గలరు వారికి అసాధ్యము యేది ?

(ఈ) "ఉన్నది ఉన్నట్లు–లేనిది లేనట్లు" నిఖార్సుగా కొందరు మాట్లాడతుంటారు. అదివారిగొప్ప స్వభావంగదా !

**7.** ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు ఇవ్వండి : *3×1=3*

(i) "కరుణాపయోనిధి" ఇది యే సమాసము ?

(అ) ద్వంద్వ సమాసం

(ఆ) రూపక సమాసం

(ఇ) బహుబ్రీహిసమాసం

(ఈ) తత్పురుష సమాసం

(ii) ద్విగు సమాసానికి ఉదాహరణ ఏది :

(అ) దశకంఠుడు

(ఆ) విద్యాధనము

(ఇ) నాల్గు వేదములు

(ఈ) రాజ సింహము

(iii) ద్వంద్వ సమాస లక్షణము :

(అ) పూర్వ పదార్థ ప్రాధాన్యము

(ఆ) ఉత్తర పదార్థ ప్రాధాన్యము

(ఇ) అన్య పదార్థ ప్రాధాన్యము

(ఈ) ఉభయ పదార్థ ప్రాధాన్యము

**8.** ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు ఇవ్వండి : *3×1=3*

(i) "కర్మధారయంబునం దత్సమంబుల కాలుశబ్దము పరంబగు నపుడ త్వంబునకు త్వంబును, రుగాగమం బునగు." ఈ సూత్రమునకు తగిన ఉదాహరణ :

(అ) బాలింతరాలు

(ఆ) బొంగరాలు

(ఇ) శ్రీమంతురాలు

(ఈ) కాపురాలు

(ii) ద్విరుక్త టకార సంధికి ఉదాహరణ ఏది ?

(అ) మొట్ట మొదలు

(ఆ) కట్టమీద

(ఇ) కట్టెదురు

(ఈ) చిట్టా పద్దులు

(iii) "అన్నదమ్ములు" ఈ ఉదాహరణ క్రింది సూత్రములలో దేనికి చెందినది ?

(అ) ప్రథమ మీది పరుషములకు గ, స, డ, ద వలు బహుళముగానగు

(ఆ) ఈ కార్యము కళలగు క్రియాపదముల మీద సహితము కానంబడియెడు

(ఇ) తెలుగుల మీది సాంస్కృతిక పరుషములకు గ, స, డ, ద వలు రావు

(ఈ) ద్వంద్వంబునం బదంబుపయి పరుషములకు గ, స, డ, ద వలగు

www.cbseboardonline.com

**9.** ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబు ఇవ్వండి : *3×1=3*

(i) త్రికము అని వేటికి పేరు ?

(అ) ఆ, ఇ, ఏ

(ఆ) ఆ, ఊ, ఏ

(ఇ) ఆ, ఓ, ఏ

(ఈ) ఆ, ఈ, ఏ

(ii) పుంప్వా దేశ సంధికి ఉదాహరణ ఏది ?

(అ) పసుపుఛాయ

(ఆ) తెలుపుగోడ

(ఇ) పులుపుకాయ

(ఈ) మోసపుమాటలు

(iii) "అచ్చున కామ్రేడితంబు పరంబగునపుడు సంధి తరచుగా నగు." ఈ సూత్రమునకు సరైన ఉదాహరణ ఏది ?

(అ) ఇంటింటన్

(ఆ) ఉండుండుము

(ఇ) ఆహాహా

(ఈ) ఉగ్రూతలు

**10.** ఈ క్రింది వాక్యాలలోని పర్యాయ పదాలు గుర్తించి రాయండి : *3×1=3*

(i) మానవులు నీళ్లుదొరికే తావులలో నివసిస్తారు అందమైన ప్రదేశాలను ఇష్టపడతారు.

(ii) సమరమున ఎదురొడ్డి నిలిచిన వాడు ధీరుడు. యుద్ధమున గెల్చినవాడు వీరుడు.

(iii) బంగారం అంటే ఇష్టపడనివారెవరు ? కనకం కొనడానికి కాసులేకరువు.

**11.** ఈ క్రింది జాతీయాలలో **రెండింటికి** అర్థాలు రాసి సొంత వాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(i) కొంగ జపం

(ii) సుగ్రీవాజ్ఞ

(iii) కడుపుమంట

(iv) ఇల్లుగుల్ల చేయు

**12.** ఈ క్రింది సామెతలలో **రెండింటికి** అర్థాలు రాయండి : *2×1=2*

(i) దున్నపోతు మీద వాన కురిసినట్లు

(ii) పొరిగింటి పుల్ల కూరరుచి

(iii) అమ్మపెట్టది అడుక్కోతినీయ్యది

(iv) కాకిపిల్ల కాకికి ముద్దు

## విభాగం – డి **(32 Marks)**

**13.** ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** నూరేసి (100) పదాలలో సమాధానాలు రాయండి : *2×3=6*

(i) "కొత్తబాట" పాఠం ఆధారంగా పల్లెల్లోవచ్చిన మార్పులను విశ్లేషించండి ?

(ii) అందరు యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక 'రిటైర్డ్ రెవిన్యూ ఆఫీసర్' అధ్యక్షత వహించడ మేమిటి ? అని రచయిత అనుకోవడంలో ఉద్దేశ్యము ఏమై ఉంటుంది ?

(iii) గోల కొండ పట్టణ పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంత మాటల్లో సంక్షిప్తంగా (Briefly) వ్రాయండి.

(iv) పత్రికలలో సంపాద కీయాలకు, సాధారణవార్తాం శాలకు మధ్య ఉన్న భేదం ఏమిటి ?

www.cbseboardonline.com

**14.** ఈ కింది ప్రశ్నలలో **మూడింటికి** అరవయ్యేసి (60) పదాలలో సమాధానాలు రాయండి : *3×2=6*

(i) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జాతి చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా ఎందుకు అనుకుంటున్నారు ?

(ii) "అక్కడక్కడ నక్కలు అదనుగాస్తున్న జాడలు కనబడ్తున్నవి" అంటే మీకేం అర్థమయింది ?

(iii) మనుమరాలి మాటలు వినితాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు ?

(iv) నాటి తెలంగాణలో కూడా తెలుగుభాష ఉచ్చస్థితిలో ఉందని ఎట్లా చెప్పగలరు ?

**15.** ఈ కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థమును రాయండి : *1×6=6*

(i) భవదీయార్చన సేయుచోఁబ్రథమపుష్పం బెన్నసత్యంబు, రెం
డవపుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేక నిష్ఠా సమో
త్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యో
గవిధానం బవి లేని పూజల మదిం గైకోవు సర్వేశ్వరా !

(ii) నీయొడిలోన పెంచితివి నిండుగ కోటి తెలుంగు కుర్రలన్ !
ప్రాయము వచ్చినంతనె కృపాణము లిచ్చితి, యుద్ధమాడి వా
ఙ్రేయ భుజాబలమ్ము దరిసింపజగమ్ము , నవాబుతో సవాల్
చేయుమటంటి, వీ తెలుగు రేగడిలో జిగిమెండు మాతరో !

**16.** ఈ కింది ప్రశ్నలలో ఏవైనా **రెండింటికి** నూరేసి (100) పదాలలో సమాధానములు రాయండి : *2×3=6*

(i) ఈ "దానము గీనమువలదు" అని పలికిన శుక్రాచార్యునకు బలి చక్రవర్తి యిచ్చిన సమాధానము ఏమిటి ?

(ii) "నగర జీవనం" ఎలా ఉన్నదని రచయిత వర్ణించాడు ?

(iii) భిక్షపాఠంలోని కథను సంక్షిప్తంగా రాయండి ?

(iv) జీవన భాష్యం పాఠం ద్వారా సి.నా.రె. చెప్ప దలచిన అంశము లేవి ?

**17.** ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** నూట ఇరవయ్యేసి (120) పదాలలో జవాబులు రాయండి : *2×4=8*

(i) వాల్మీకి మహర్షి రామాయణరచనకు శ్రీకారం చుట్టిన విధానమెటు వంటిది ?

(ii) సీతా రాముల వనవాసం ఎలాగడిచింది ? అరణ్యకాండలోని విషయాలను గూర్చి మీకు తెలిసింది రాయండి ?

(iii) త్రిజట సీతను ఏమని ఓదార్చింది ? భవిష్యత్తును గూర్చి ఏమని పలి కింది ?

(iv) శ్రీరామ బంటు, మహాబలవంతుడైన "హనుమ" చేసిన సాహస కార్యములేవి ?